ఏప్రిల్ 18, 2014

# ప్రచార డయరీ 18/04/2014

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

## సి.బి.ఐ. పై గోపాల్ గాంధిగారి వ్యాఖ్యలు

కేంద్ర పరిశోధనా సంస్థ (సి.బి.ఐ.) పై పశ్చిమ బెంగాల్ గత గవర్నరు చేసిన వ్యాఖ్యలు ప్రశంశనీయము. సి.బి.ఐ. ప్రతి సంవత్సరం నిర్వహించే డి.పి. కోహ్లి స్మారక ఉపన్యాసం ఇవ్వాల్సిందిగా శ్రీ గోపాల్ గాంధి గారిని కోరడం జరిగింది. సి.బి.ఐ. యొక్క చట్టబద్ధమైన పనితీరును పరిశీలించిన తరువాత శ్రీ గాంధిగారు సి.బి.ఐ. ని కాంగ్రెస్ యొక్క కుట్రల విభాగముతో దానికున్న సంబంధాన్ని వివరించారు. ఈ వ్యాఖ్యలు సి.బి.ఐ. అధికారుల ఆలోచనా పరంపరను కుదిపివేసి ఉండాలి. గత పదేండ్లుగా ఈ సంస్థమీద ఉన్న నమ్మకం ఉడిగింది. సి.బి.ఐ. ఒక సంస్థగా ఎక్కువ పక్షాన దాని డైరెక్టర్ల అధీనములో పనిచేస్తుంది. డైరెక్టర్లను ప్రభుత్వం ఎంపిక చేస్తుంది, అంతేగానీ ఆ పనిని ఒక సంతుల్యమైన బృందం చేయదము లేదు. ఈ డైరెక్టర్లపై ప్రభుత్వమే కాకుండా, పాలక వర్గములోని కీలక వ్యక్తులు కూడా వారి అజమాయిషీ చలాయిస్తారు. పలు సందర్భాల్లో ప్రభుత్వానికి దగ్గరగా ఉన్న వారికి సహాయపడ వలసి వస్తుంది. అదేవిధముగా, ప్రభుత్వాని వ్యతిరేకముగా ఉన్న వ్యక్తులను బాధింపవలసి వస్తుంది. ఆ ప్రక్రియలో రాజస్తానులోను, గుజరాతులోను బీజేపికి వ్యతిరేకముగా బనాయించిన కేసులు నిలబడలేక పోయాయి. కొందరు పెద్ద వ్యాపారస్తులు, కొందరు రాజకీయ వేత్తలకు, అధికారులకు తొత్తులుగా వ్యవహరిస్తూ ఇచ్చిన వివరాలపై ఢిల్లీలో చాలా ఉదంతాలు ప్రబలుతున్నాయి. అవి కూడా సి.బి.ఐ. పై ఉన్న విశ్వాసాన్ని తరిగిస్తున్నాయి, ఎందుకంటే సి.బి.ఐ. కు సంబంధించిన పెద్ద పేర్లు దానిలో ఉన్నందున. ఈ వివరాలను పూర్తిగా బహిరంగము చేయాల్సిన అవసరము ఉన్నది. ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఉండాలి. సి.బి.ఐ. అధికారులు ఇతరులకంటే ఇంకా నిజాయితీగా ఉండాలి.

## మోడీగారి ప్రచారం

నరేంద్ర మోడీగారిని బీజేపి తరపున ప్రధాన మంత్రిత్వ అభ్యర్ధిగా సెప్టెంబరు 13, 2013 నాడు ప్రకటించడం జరిగింది. అప్పటినుండి ఆయన ఒంటరిగా దేశంలో 380 మహాసభలనుద్దేశించి ప్రసంగించారు. వీటిలో ఎక్కువ భాగం సభలలో లక్షలాది మంది ప్రజలు పాల్గొన్నారు. ప్రారంభములో ఉన్న ఆ ఉత్తేజం ఉడిగిపోయి కాలక్రమీణా చప్పబడుతుందని నేను మొదట్లో భావించాను. అటువంటిదేమీ జరగడము లేదు. వీటికి తోడు, ఆయన ఇప్పటికి 3డి మాధ్యమములో కనీసం

300 సభలలో ప్రసంగించారు. అటువంటివి ఇంకా 300 సభలలో ఆయన ప్రసంగించాల్సి ఉన్నది. ఇటీవలి కాలములో నాకు తెలిసినంత వరకు ఇంత పెద్ద ఎత్తున ప్రచారం ఏ ఒక్క వ్యక్తికూడా చేపట్టలేదు.

**మత్తుమందుల బెడద**

నిన్న నేను రాజసన్సిలో ఒక బహిరంగ సభలో ప్రసంగించాను. ఆ రాష్ట్రములో పెరుగుతున్న మత్తుమందుల వ్యసనంకు వ్యతిరేకముగా వ్యాఖ్యానించి నప్పుడు అతిపెద్ద ఎత్తున అభినండలు లభించాయి. ఎక్కువమంది స్త్రీలు కూర్చొన్న స్థలం నుండి ఈ అబినందనలు ఎక్కువగా వచ్చాయి. దానిని బట్టి ప్రాముఖ్యతను అర్ధము చేసుకోవచ్చు. మత్తుమండుల మొక్కలను పంజాబులో పెంచరు. వీటిని మన సరిహద్దుద్వారా దొంగరవాణా చేస్తారు. రాజస్తానులో పెంచే కొన్ని దేశీ రకాలా మత్తుమందులను ఇక్కడ అమ్ముతారు. చట్టాన్ని శక్తివంతముగా అమలుచేయడము తప్ప ఈ బెడడకి మరో పరిష్కారము లేదు. ఇటువంటి మత్తుమందుల అందుబాటును పునాదుల్లోనే కత్తిరించాలి. ఈ రాష్ట్రములోనికి ఇటువంటి మత్తుమందుల రవాణా కాకుండా చూసేందుకు సరిహద్దును పూర్తిగా మూసేయాలి. ఇతర రాష్ట్రాలనుండి వచ్చే రవాణాను చాలా పకడ్బందీగా పర్యవేక్షించాలి. ఈ ప్రక్రియలో కొందరికి ఇబ్బంది కలుగ వచ్చు, కానీ దానిని లేకుండా చేయడము కష్టం. మత్తుమందులు, ఉగ్రవాదం కలిసి పెద్ద చొరబాటువాదుల బెడదగా పరిణమించింది. అందువలన దీనిని సరైన పద్ధతిలో ఎదుర్కోవాలి.

✲✲✲✲✲